TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.12, Himayatnagar, Hyderabad-500029,Telangana State, Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

## 17.1.15, TRC-CHARCHA:157

## "Higher Education in Telangana State-An Agenda for the New Government"

## Speakers:

Dr. P.M. BHARGAVA,Founder Director, CCMB, HYD & Vice Chairman, National Knowledge Commission, Govt. of INDIA,Dr. K. NAGESWARA RAO, MLC, Professor in the Department of Journalism, Osmania University, Dr. CHAKRADAR RAO, Chairman, Save Education Committee, Telangana & Retd. Professor of Economics, O.U, Prof. V.S.PRASAD, Former Director, NAC (National Accreditation Council, Bangalore), Prof. E.REVATHI, Centre for Economic and Social Studies (CESS, Hyderabad), Prof. MOHD. AKBAR ALI KHAN, Former Vice-Chancellor, Telangana University, Professor & Dean, Faculty of Commerce, OU, Prof. SATYANARANA BHAT, President, Osmania University Teachers Association (OUTA) & Telangana University College Teachers Association, Mr. K.SUDHAKAR GOUD, Former Head, British Council, HYD.

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య–నూతన ప్రభుత్వం అనుసరించవలసిన కార్యాచరణ ప్రణాళిక" అనే అంశంపై** 157వ చర్చ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా:

ప్రొ॥ భార్గవ తదితరులు దేశవ్యాప్తంగా ఉన్నత విద్యారంగం పూర్తిగా వ్యాపారీకరణకు గురైందని, లక్షలాదిమంది విద్యార్థులు ప్రమాణాలు లేని విశ్వవిద్యాలయాల నుండి నిరుద్యోగులు ఉత్పన్నమౌతున్నారని, విశ్వవిద్యాలయాలు నిరుద్యోగ కేంద్రాలుగా మారాయని అన్నారు. తెలంగాణ రిసోర్స్ సెంటర్ గత మూడు వారాలుగా తెలంగాణ ప్రభుత్వం–ఉన్నత విద్యామండలి పట్ల ఎజెండా అన్న అంశం మీద జరుపుతున్న చర్చలు, మేధోమధనం, వర్క్‌షాప్స్‌లో భాగంగా జరిగిన చర్చలో తెలంగాణ ప్రభుత్వం వ్యాపారీకరణ చెందిన ఉన్నత విద్యారంగాన్ని అందరికీ ఉచితంగా అందించడానికి చర్యలు చేపట్టాలనీ, కళాశాల, పాఠశాల విద్యకు మధ్య వృత్తి విద్యను బలోపేతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 25000 కళాశాలల్లో కేవలం 2000 కళాశాలలు కూడా మంచి ప్రమాణాలతో కొనసాగడంలేదని, ప్రమాణాలతో కూడిన కళాశాలలను ప్రభుత్వం 'బ్యాంకు'లను జాతీయకరణ చేసినట్లు స్వాధీనం చేసుకోవాలన్నారు. ఉన్నత విద్యకు పునాదిగా కొనసాగుతున్న పాఠశాల విద్యను బలోపేతం చేయాలని, పేద, ధనిక తేడాలు లేని అందరికీ సమాన విద్యను 'కామన్ స్కూల్' విధానంలో అందించాలని, కేంరదీయ విద్యాలయాల్లోలాగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వం నిరంతర, దూర విద్యా విధానాల్లో ప్రమాణాలను పెంచడానికి చర్యలు చేపట్టాలన్నారు. విద్యావసరాలకు తగ్గట్టుగా కళాశాలల సంఖ్యను పెంచాలన్నారు. ప్రైవేటీకరణపట్ల సరియైన విధానాలను అనుసరించాలన్నారు. చర్చలో భాగంగా తెలమగాణ ప్రభుత్వం కేవలం నినాదప్రాయంగా రాజకీయ నిర్ణయంగా కాకుండా సామాజిక అవసరాలకు అనుగుణంగా తెలంగాణ సామాజిక అవసరాలకు అనుగుణంగా ఉచితంగా ఉపాధిని, విద్యారంగంలో మానవీయ విలువలు పెంపొందించడానికి చర్యలు చేపట్టాలన్నారు.

చర్చా కార్యక్రమానికి ముందుగా 'ఉన్నత విద్య మేధోమధనం' సెషన్‌లో ప్రొఫెసర్ మధుసూధన్‌రెడ్డి, ప్రొ॥ముత్యంరెడ్డి, డి.పి.రెడ్డి,టిడిఎఫ్, కస్తూరి ప్రభాకర్,తెలంగాణ టీచర్స్ ఫోరం, ఎ.నర్సింహారెడ్డి, ధనుంజయ, కొమ్మిడి నర్సింహారెడ్డి, మధురెడ్డి, కె.సుధాకర్‌గౌడ్, తెలంగాణ రిసోర్స్ సెంటర్ చైర్మన్ ఎం.వేదకుమార్ నేతృత్వంలో "తెలంగాణ ప్రభుత్వమునకు ఉన్నత విద్య ఎజెండా" ప్రతిపాదనలు రూపొందించడం జరిగింది. ఆదివారం విద్యారంగం మీద టిఆర్‌సిలో వర్క్‌షాప్ కొనసాగుతుందని, కె.సుధాకర్‌గౌడ్, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ తెలిపారు. చర్చలో సోషల్ ఆక్టివిస్ట్ చందనా చక్రవర్తి, ప్రొ॥ ఇంద్రకాంత్, ఆర్.వెంకట్‌రెడ్డి, ఎంవిఎఫ్, కాకర్ల సజయ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రిసోర్స్ సెంటర్**